సంక్షేమ పథకాలే శ్రీరామ రక్ష

● ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్

గూడూరు: సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పాలనకు శ్రీరామ రక్షగా నిలుస్తాయని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం తహసీల్దార్ అశోక్‌కుమార్ అధ్యక్షతన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశాడు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు ఇవి చేస్తామని చెప్పుకునే పథకాలు కనిపంచడంలేదన్నారు. ఇటీవల రుణమాఫీ చేసి రైతుల బాధలు తీర్చారని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో తండాలను పట్టించుకున్న వారు లేరన్నారు. జరగబోయే ప్రచారం చూసి ఇతర పార్టీలు బెంబేలు ఎత్తాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బానోతు సుజాత,


గూడూరు: చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

వైస్ ఎంపీపీ ఆరె వీరన్నయాదవ్, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ కరణ్‌సింగ్, మండల అధ్యక్షుడు వేం వెంకటకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి సురేందర్‌యాదవ్, ఎంపీటీసీ కిషన్‌నాయక్, కోఆప్షన్ రహీంపాష పాల్గొన్నారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

మహబూబాబాద్: కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం మానుకోట మున్సిపాలిటీ పరిధిలోని ఈదులపూసపల్లి గ్రామం నుంచి పలు పార్టీల కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మహ్మద్ ఫరీద్, సుధగాని మురళి, నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

మహబూబాబాద్ రూరల్: మండలంలోని నడివాడ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకుడు మందుల రఘు బాబాయి ఉప్పలయ్య ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి రూ.5వేలు ఆర్థికసాయం చేశారు.

నిధుల మంజూరుపై నాయకుల హర్షం

మరిపెడ: డోర్నకల్ నియోజక వర్గంలో తారురోడ్ల నిర్మాణాలకు ఐటీడీఏ నుంచి రూ. 92.22కోట్లు నిధులు మంజూరయ్యాయని బీఆర్ఎస్ డోర్నకల్ నియోజకవర్గ నాయకుడు కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి బుధవారం తెలిపాడు. ఇందులో మరిపెడ మండలానికి రూ. 23.32కోట్లు కేటాయించినట్లు తెలిపాడు. ఈసందర్భంగా సీఎం కేసీఆర్, మంత్రి సత్యవతిరాథోడ్ ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్‌తోపాటు ఆయన అనుచరులు సత్యవతిరాథోడ్ వర్గీయులకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు బానోతు రాంలాల్, గంధసిరి అంబరీషలు ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి సత్యవతిరాథోడ్ వెంట ఉన్నామని అభివృద్ధి, సంక్షేమ పథకాలలో చోటు కల్పించడం లేదన్నారు. మా మనుషులకే అన్ని వర్తిస్తాయని బహిర్గతంగా చెప్పడం కలిచివేసిందన్నారు. సమావేశంలో మెంచు అశోక్, పెద్దబోయిన శ్రీను, తొట్టి శ్రీను, కొంపెల్లి వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

కురవి: ఉమ్మడి కురవి మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలకు మంత్రి సత్యవతిరాథోడ్ ఐటీడీఏ నిధుల నుంచి గ్రామ పంచాయతీలకు, మారుమూల తండాలకు రూ.62.19 కోట్ల బీటీ రోడ్లకు నిధులు మంజూరు చేసినందుకు సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, సత్యవతిరాథోడ్‌ల చిత్రపటాలకు జెడ్పీటీసీ బండి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో


మరిపెడ: పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మాజీ ఓడీసీఎంఎస్ చైర్మన్ నూకల వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు లక్ష్మారెడ్డి, నరహరి, నెహ్రూనాయక్, సూరయ్య, డాక్టర్ సుందర్‌నాయక్, బండి అనిల్‌రెడ్డి, బాదె నాగయ్య, సర్పంచ్‌లు బోడ శ్రీను, బానోత్ బుజ్జి, జంగిలి హరిప్రసాద్ పాల్గొన్నారు.

దంతాలపల్లి: మాదంతా కేసీఆర్ వర్గమే అని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, దాట్ల సర్పంచ్ కొమ్మినేని రవీందర్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. దంతాలపల్లి, నర్సింహులపేట మండలాల్లో బీటీ రోడ్ల అభివృద్ధికి మంత్రి గారు ఐటీడీఏ నుంచి రూ.10కోట్ల నిధులు మంజూరు చేయించారని ఆయన గుర్తు చేశారు. నిధులు మంజూరు చేయించిన సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, సత్యవతిరాథోడ్, ఎమ్మెల్యే రెడ్యానాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గున్నెపల్లి సర్పంచ్ వెంకటనారాయణ, వేములపల్లి మాజీ సర్పంచ్ పర్శయ్య, నాయకులు రవీందర్, వెంకటేశ్వర్లు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

కాంట్రాక్టు ఉద్యోగుల భిక్షాటన



మహబూబాబాద్ అర్బన్: తెలంగాణ సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు జిల్లా కేంద్రంలో బుధవారం వినూత్నంగా నిరసన తెలిపి భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా జేఏసీ అధ్యక్షుడు వీరన్న మాట్లాడుతూ.. సమగ్ర శిక్ష ఉద్యోగులు చాలీచాలని జీతాలతో పనిచేస్తున్నారన్నారు. రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు రవి, గణేష్, భిక్షపతి, సునీల్, మంజుల, దర్గయ్య, బాబులాల్ పాల్గొన్నారు.

నిరుపేదల క్షేమమే క్లబ్ లక్ష్యం



మహబూబాబాద్ రూరల్: నిరుపేదల క్షేమమే లక్ష్యంగా వాసవి క్లబ్ కపుల్స్ ముందుకెళ్తుందని క్లబ్ కపుల్స్ ఇంటర్నేషనల్ వైస్ చైర్మన్ మాలే యోగేశ్వరరావు అన్నారు. జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో బుధవారం జర్నలిస్టుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు బొమ్మకంటి రమణ, మారుతి న్యూస్ రీడర్ దాసరి ప్రసాద్, అధ్యాపకుడు శ్రీరాం ప్రసాద్ ఉపాధ్యాయినీలు కరుణ, యాకలతను ఘనంగా శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో క్లబ్ జిల్లా అధ్యక్షుడు ఈగ శ్రీనివాస్, నిర్వాహకుడు సదాశివుడు, ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ రమేష్ పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు సర్వీస్ ప్రారంభం



కేసముద్రం: మహబూబాబాద్ ఆర్టీసీ డిపో నూతనంగా గూడూరు నుంచి కేసముద్రం తొర్రూరుకు ఏర్పాటు చేసిన బస్సు సర్వీసును బుధవారం ఇనుగుర్తి మండల కేంద్రంలో తహసీల్దార్ సూర్యనారాయణ, డిపోమేనేజర్ విజయ్‌కుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఇనుగుర్తి సర్పంచ్ దార్ల రామ్మూర్తి, అయ్యగారిపల్లి సర్పంచ్ మామిడి శోభన్, కేసముద్రం సొసైటీ చైర్మన్ దికొండ వెంకన్న, వద్దిరాజు దేవేందర్ పాల్గొన్నారు.

ఆర్‌ఎంపీల మండల కమిటీ ఎన్నిక



డోర్నకల్: తెలంగాణా ఆర్‌ఎంపీ అండ్ పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తేజావత్ చందు, ప్రధాన కార్యదర్శిగా తేనె పుల్లయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సామా గంగిరెడ్డి, ప్రచార కార్యదర్శిగా టి.శ్రీను, ఉపాధ్యక్షులుగా అఫ్జల్, మణిందర్, గౌరవ అధ్యక్షుడిగా అన్నం శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



కురవి: సీరోలు మండల ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పుట్ట వీరబాబు, ప్రధాన కార్యదర్శిగా భూక్య నరహరి, ఉపాధ్యక్షులుగా మండే శ్రీనివాస్, శ్రీను, గౌరవ సలహాదారుడిగా సత్యంలను ఎన్నుకున్నారు.

నియోజకవర్గ అధ్యక్షుడిగా రమణశర్మ



దంతాలపల్లి: నియోజకవర్గ మానవహక్కుల పరిరక్షణ కమిటీ అధ్యక్షుడిగా మండలానికి చెందిన పొలంపల్లి రమణశర్మ బుధవారం నియమితులయ్యాడు. సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు లక్ష్మి బుధవారం వినతిపత్రం అందించారు.

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

గార్ల: నేటి సమాజంలో యువత చెడు అలవాట్లను మానుకొని సన్మార్గంలో పయనిస్తూ.. ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎస్సై బానోత్ వెంకన్న సూచించారు. బుధవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాదక ద్రవ్యాల వినియోగించడంపై కలిగే నష్టాలను సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాలలో ర్యాగింగ్‌కు పాల్పడిన విద్యార్థులపై కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు. సమావేశంలో ప్రిన్సిపాల్ నర్సమ్మ, అధ్యాపకులు లక్ష్మణ్‌రావు, చార్లీ, అజిత్, సుందరయ్య పాల్గొన్నారు.

బారికేడ్ల ఏర్పాటు

గార్ల: 2రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గార్ల సమీపంలోని పాకాల ఏరు చెక్‌డ్యాంపై నుంచి ప్రవహిస్తుంది. ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా బుధవారం ఏటి వద్ద తహసీల్దార్ స్వాతిబిందు, ఎస్సై బానోత్ వెంకన్న బారికేడ్లు ఏర్పాటు చేయించారు.

25 క్వింటాళ్ల నల్లబెల్లం స్వాధీనం

కురవి: అక్రమంగా తరలిస్తున్న 25క్వింటాళ్ల నల్లబెల్లం, 50 కేజీల పటికను పట్టుకుని మూడు వాహనాలను సీజ్ చేయడంతోపాటు ఏడుగురిపై కేసు నమోదు చేసినట్లు సీరోలు ఎస్సై ఎం.రమాదేవి బుధవారం తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం.. సీరోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని కురవి మండలంలోని నల్లెల్ల శివారు సూర్య తండా వద్ద విశ్వసనీయ సమాచారం మేరకు నల్లబెల్లం, పటికను అమ్ముతున్నారని తెలియడంతో దాడులు నిర్వహించినట్లు ఎస్సై తెలిపారు. అశోకలేలాండ్ వాహనంలో 25 క్వింటాళ్ల నల్లబెల్లం, 50 కేజీల పటికను పట్టుకోవడం జరిగిందని తెలిపారు. రెండు ద్విచక్ర వాహనాలను వ్యాపారం చేస్తున్న ఏడుగురు వ్యక్తులను పట్టుకుని సీరోలు పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారణ చేసినట్లు ఆమె తెలిపారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని దాన్వాయిగూడేనికి చెందిన కేశవరపు పరిపూర్ణాచారి, గాలినారాయణ, చిన్నం గోపి,


అరెస్టును చూపుతున్న సీఐ, ఎస్సైలు

నెక్కొండ మండలం నాగారం గ్రామానికి చెందిన కదారి ప్రవీణ్, సోడా ఉపేందర్, సూర్య తండాకు చెందిన అజ్మీర లింగ, పలుకుబోడు తండాకు చెందిన బాదావత్ సురేష్‌లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దాడుల్లో పాల్గొన్న ఎస్సై రమాదేవి, కానిస్టేబుళ్లు సీహెచ్.రవీందర్, టి.మహిపాల్, డి.విద్యాసాగర్, డ్రైవర్ నవీన్‌లను సీఐ రాజు అభినందించారు.

సామర్థ్యాన్ని పెంచాలి



మహబూబాబాద్ అర్బన్: ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల విద్యా సామర్థ్యాన్ని పెంచాలని డీఈఓ రామారావు అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో ఉపాధ్యాయులకు హిందీ, ఇంగ్లిష్ సబ్జెక్ట్‌లపై బుధవారం నిర్వహించిన ఉన్నతి శిక్షణ ముగింపు కార్యక్రమానికి డీఈఓ హాజరై మాట్లాడారు. ఉన్నతి శిక్షణలో నేర్చుకున్న అంశాలతో విద్యార్థుల సామర్థ్యాలను పెంచాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని, ప్రభుత్వ విద్యపై విద్యార్థుల తల్లిదండ్రులకు నమ్మకం కల్పించాలన్నారు. ఈ ఏడాది 10వ తరగతిలో ఉత్తీర్ణత శాతం పెంచాలన్నారు. కార్యక్రమంలో ఏఎంఓ చంద్రశేఖర్ ఆజాద్, కోర్సు డైరెక్టర్లు వెంకటేశ్వర్‌రావు, ఆర్పీలు, హిందీ, ఇంగ్లిష్ ఉపాధ్యాయులు తడకమల్ల బ్రహ్మం, సైదులు రెడ్డి, బావుసింగ్, నబీ, అంజయ్, ప్రేమ్, శ్యామల దేవి, సత్యనారయణ, అబ్దుల్ వహీద్, లక్ష్మయ్య, అనిత, సంజీవ, మోహన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

పెద్దవంగర: రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. మండలంలోని మోత్యాతండాకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో మండల యూత్ నాయకులు బీసు హరికృష్ణ, ఆవుల మహేష్, అనపురం వినోద్, తదితరులు పాల్గొన్నారు.

'ప్రజలే గుణపాఠం చెబుతారు'


మాట్లాడుతున్న హుస్సేన్‌నాయక్

కేసముద్రం: తప్పుడు హామీలతో గద్దెనెక్కిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి, వచ్చే ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోత్ హుస్సేన్‌నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని ఉప్పరపల్లి, వెంకటగిరి, ఇంటికన్నె గ్రామాల్లో పల్లెపల్లెకు బీజేపీ.. ఇంటింటికీ జాటోత్ హుస్సేన్‌నాయక్ ఆశీర్వాద యాత్ర కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పొదిల నర్సింహారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లభు వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి గాంతి వెంకట్‌రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటాచారి పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సమ్మె నోటీస్ అందజేత

పెద్దవంగర: అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మనెంట్ చేయాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్స్ మండల అధ్యక్షురాలు స్వరూప డిమాండ్ చేశారు. బుధవారం తహసీల్దార్ మహేందర్‌కు వినతి పత్రం అందజేశారు. సమస్యలు పరిష్కరించకుంటే ఈనెల 11 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు మమత, యాదమ్మ, యాకలక్ష్మి, ముంజుల, యామిని, తదితరులు పాల్గొన్నారు.

మరిపెడ: అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మనెంట్ చేయాలని అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ అన్నారు. ఈనెల 11న చేపట్టనున్న నిరవధిక సమ్మె నోటీసులను తహసీల్దార్ సైదులు, ఎస్సై దూలం పవన్‌కుమార్‌లకు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు మంద పుష్ప, ప్రధాన కార్యదర్శి కుమ్మరికుంట్ల జ్యోతి పాల్గొన్నారు.


పెద్దవంగర: తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న అంగన్‌వాడీలు

ధరల పెరుగుదలపై సీపీఎం రాస్తారోకో

కురవి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలు, పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలకు నిరసనగా సీపీఎం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బుధవారం రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి మలేడి కోటయ్య, నాయకులు నల్లపు సుధాకర్, గంధసిరి శ్రీనివాస్, బత్తిని వీరభద్రం, గంధసిరి జ్యోతిబసు పాల్గొన్నారు.

కేసముద్రం: పెంచిన నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలంటూ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్ నరేష్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు, నాయకులు కిషన్, నర్సయ్య, వెంకన్న పాల్గొన్నారు.

ప్రజలను చైతన్యవంతం చేయాలి


మాట్లాడుతున్న జెడ్పీటీసీ బండి వెంకటరెడ్డి

కురవి: పాత్రికేయులు నిజాలను నిర్భయంగా రాయాలని, ప్రజలను చైతన్యవంతం చేయాలని కురవి జెడ్పీటీసీ సభ్యుడు బండి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఓం ఫంక్షన్ హాల్‌లో టీయూడబ్ల్యూజే(ఐజేయూ) కురవి మండల ద్వితీయ మహాసభ అనుగోజు పూర్ణ అధ్యక్షతన జరిగింది. అనంతరం సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్ష, కార్యదర్శులుగా గుంటి సురేష్, తేజావత్ ప్రమోద్‌నాయక్, ఉపాధ్యక్షులుగా గండమాల రోషయ్య, అంగడి నర్సయ్య, నిలుగొండ రాజు, సహాయ కార్యదర్శులుగా ఎస్కే ఖాజా, వెంకన్న, పేర్ల ఉపేందర్, కోశాధికారిగా ఆమెడ నాగరాజు, కార్యవర్గ సభ్యులుగా గడీల రంజిత్, కొల్లూరి గణేష్, ఆమెడ రమేష్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్, కార్యదర్శి గాడిపల్లి శ్రీహరి, బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి బజ్జూరి పిచ్చిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, ఆత్మ చైర్మన్ తోటలాలయ్య, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

అర్హులకు పథకాలు ఇవ్వాలి

కురవి: అర్హులైన నిరుపేదలకు దళితబంధు, గృహలక్ష్మి, బీసీ, మైనార్టీ బంధు పథకాలను అందజేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఆకుల రాజు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో ఎస్‌కె మల్సూర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ ఒక సభలో తమ పార్టీ కార్యకర్తలకే పథకాలు ఇస్తామని చెప్పడం అధికార దర్పానికి నిదర్శనమన్నారు. ఈనెల 10వ తేదీ నుంచి 17వ తేదీ వరకు తెలంగాణ విప్లవ సాయుధ పోరాట వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. నాయకులు కోటయ్య, సుధాకర్, కృష్ణయ్య, ఉప్పలయ్య, తిరుపతి పాల్గొన్నారు.

మానవ అక్రమరవాణాపై అవగాహన

నెల్లికుదురు: మానవ అక్రమ రవాణా, బాల్యవివాహాల నియంత్రణలో అంగన్‌వాడీ టీచర్లకు ఐపీసీ యాక్ట్‌లోని సెక్షన్లపై అవగాహన కల్పించినట్లు ప్రజ్వల సీనియర్ కోఆర్డినేటర్ చంద్రయ్య, శ్రావ్య అన్నారు. ప్రజ్వల స్వచ్ఛంద సేవ సంస్థ హైదరాబాద్, జిల్లా ఐసీడీఎస్ తొర్రూరు ప్రాజెక్టు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం అంగన్‌వాడీ టీచర్లకు నిర్వహించిన రెండో రోజు ముగింపు అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో డీడబ్ల్యూఓ హైమావతి, ఐసీడీఎస్ సూపర్ వైజర్లు మల్లేశ్వరీ, కవిత, నాగమణి, గౌషియా, విజయ, ఉష పాల్గొన్నారు.

పాఠశాలల్లో కృష్ణాష్టమి వేడుకలు


రాధాకృష్ణుల వేషధారణలో విశ్వకృత్, భవదీప్


గోపిక వేషధారణలో చిన్నారి సింధూరరెడ్డి

పాఠశాలల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు గోపిక, కృష్ణుడి వేషాధారణలతో ఆకట్టుకున్నారు. చిన్నారులకు ఉట్టి కొట్టడంతోపాటు ఆటల పోటీలు నిర్వహించారు. - సాక్షి నెట్‌వర్క్


మహబూబాబాద్ అర్బన్: ఏకశిల హోలిఏంజిల్ హైస్కూల్‌లో వేడుకలు..


డోర్నకల్: సెయింట్ పాల్స్ పాఠశాలలో..


కేసముద్రంలో..

సంక్షిప్త సమాచారం

యాదవులు ఆర్థికంగా ఎదగాలి

కేసముద్రం: యాదవులు ఆర్థికంగా ఎదగాలని బీఆర్ఎస్ మండల నాయకుడు మోడెం రవీందర్ గౌడ్, గ్రామపార్టీ అధ్యక్షుడు లింగాల పిచ్చయ్య అన్నారు. బుధవారం మండలంలోని కల్వల గ్రామంలో పలువురు లబ్ధిదారులకు గొర్రెల యూనిట్‌లను పంపిణీ చేశారు.

ఆకస్మిక నిర్ణయాలతో ఇబ్బందులు

నెల్లికుదురు: ఐచ్ఛిక, సాధారణ, విపత్కర సెలవులపై ప్రభుత్వం, విద్యాశాఖ తీసుకుంటున్న ఆకస్మిక నిర్ణయాలతో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళనకు గురుతున్నారని టీపీటీఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు గుగులోతు బాలు, సంగ శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం వారు మాట్లాడుతూ.. భారీ వర్షాలు కురుస్తున్నప్పటికీ ముందస్తుగా సెలవు ప్రకటించకుండా పాఠశాల చేరుకున్న తర్వాత సెలవు ప్రకటించి ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తెలిపారు.

పెరుగుతున్న జ్వర బాధితులు

డోర్నకల్: డోర్నకల్‌తోపాటు పలు గ్రామాలకు చెందిన ప్రజలు రెండు రోజులుగా జ్వరాల బారిన పడుతున్నారు. బుధవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి జ్వరంతో బాధపడుతున్న బాధితులు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ సాద్విజ, డాక్టర్ కనకదుర్గ వైద్య పరీక్షలు నిర్వహించారు.

మొక్కలతోనే మానవ మనుగడ

మహబూబాబాద్ రూరల్: మొక్కలతోనే మానవ మనుగడ అని రేగడి తండా సర్పంచ్ గుగులోతు లక్ష్మీ అన్నారు. హరితహారంలో భాగంగా మండలంలోని రేగడి తండా గ్రామ పంచాయతీ పరిధిలో బుధవారం ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ రైతు కోఆర్డినేటర్ రామచంద్రునాయక్, కార్యదర్శి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పోషకాహార వారోత్సవాలు

కేసముద్రం: పోషకాహార వారోత్సవాల్లో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ సెంటర్‌లో గర్భిణులకు తీసుకోవాల్సిన పోషకాలపై అంగన్‌వాడీ సూపర్‌వైజర్ దుర్గా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ముత్యాల నాగమణి, అంగన్‌వాడీ టీచర్‌లు రాజమణి, పుష్పలీల, స్వర్ణలత పాల్గొన్నారు.

ఫిట్స్‌తో వ్యక్తి మృతి

గార్ల: ఫిట్స్ రావడంతో ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన బుధవారం గ్యామాతండాలో చోటుచేసుకుంది. ఎస్సై బానోత్ వెంకన్న కథనం ప్రకారం వివరాలిలావున్నాయి. గార్ల మండలం మద్రిగూడెం పంచాయతీ గ్యామాతండాకు చెందిన గూగులోత్ రాజేష్(32) సెంట్రిగ్ కూలీ పని చేస్తుంటాడు. రాజేష్ ఇంటి నుంచి బహిర్భూమికి బయటికి వెళ్లగా అక్కడే ఫిట్స్ వచ్చింది. ఎవరూ చూడకపోవడంతో మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు సంతానం. మృతుడి సోదరుడు రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

విజయవంతం చేయండి

గూడూరు: సెప్టెంబర్ 8న జిల్లా కేంద్రంలో జరిగే పీవైఎల్ ప్రథమ మహాసభను విజయవంతం చేయాలని యువజన సంఘం డివిజన్ నాయకుడు కోట గంగరాజు కోరారు. మండలంలోని గోవిందాపురంలో బుధవారం పీవైఎల్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో వెంకన్న, అశోక్, ప్రశాంత్, వీరన్న పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి నిర్మూలన అందరి బాధ్యత

దంతాలపల్లి: కుష్టువ్యాధి నిర్మూలన అందరి బాధ్యత అని తొర్రూరు డావిజన్ పారా మెడికల్ అధికారి పనాకర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రజా వైద్యశాలలో అనుమానిత కుష్టు వ్యాధిగ్రస్తులకు ఆయన బుధవారం పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు చైతన్య, సీహెచ్‌ఓ బాలాజీ, సూపర్‌వైజర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

రోడ్డు వేయాలని ఆందోళన

తొర్రూరు రూరల్: మండలంలోని పత్తేపురం గ్రామ శివారు ధర్మతండకు వెళ్లే దారిలో బీటీ రోడ్డు ఏర్పాటు చేయాలని కోరుతూ గిరిజనులు బుధవారం ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రధానంగా తండాకు చెందిన గిరిజనులకు పత్తేపురం, తొర్రూరుకు వచ్చేందుకు నిరంతరం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

క్షీరాభిషేకం

దంతాలపల్లి: యాదవుల అభివృద్ధికి సీఎం పెద్దపీట వేస్తున్నారని మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు మల్లారెడ్డి అన్నారు. బుధవారం సబ్సిడీ గొర్రెలను రామానుజపురం, నిదానపురం గ్రామాల్లో పంపిణీ చేశారు. అనంతరం సీఎం, మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

సన్మానం

కేసముద్రం: మండల కేంద్రంలోని గిరిజన బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో ప్రిన్సిపాల్ బాధ్యతలు నిర్వహిస్తున్న స్వప్న, ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న సుధాగౌతమి ఉత్తమ ఉపాధ్యాయినీ అవార్డు అందుకున్నారు. ఈ మేరకు బుధవారం గురుకుల బాలికల పాఠశాలలో ఉపాధ్యాయ బృందం వారిని సన్మానించారు.

సైబర్ నేరాలపై అవగాహన

దంతాలపల్లి: విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఎస్సై రమేష్‌బాబు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో గల గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపైన అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్‌ఎం దేవేందర్, ఠాగుర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

టికెట్ కేటాయించాలి

నెహ్రూసెంటర్: ఆదివాసీ ఎరుకుల కులానికి చెందిన రాయపురం సాంబయ్యకు మహబూబాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ టికెట్ కేటాయించాలని తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు పేరం వీరస్వామి బుధవారం తెలిపాడు.

భూపాల్‌నాయక్‌కు టికెట్ ఇవ్వాలి

నర్సింహులపేట: నిరంతరం పేదల కోసం పని చేస్తున్న భూపాల్‌నాయక్‌కు డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా టికెట్ ప్రకటించాలని యువసేన ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో భారీ ర్యాలీ తీశారు. యువసేన నియోజకవర్గ అధ్యక్షుడు అంగోత్ బాలకృష్ణ మాట్లాడారు. డోర్నకల్ నియోజకవర్గం కాంగ్రెస్‌కు కంచుకోట అని, కొందరు నాయకుల మూలంగా వెనుకబడిందని, భూపాల్‌నాయక్‌కు టికెట్ ఇస్తే పూర్వ వైభవం తెస్తామన్నారు.

పింఛన్ ఇప్పించాలంటూ ట్యాంక్ ఎక్కిన వ్యక్తి

కేసముద్రం: తనకు వచ్చే పింఛన్‌ను మధ్యలో ఆపేశారని, తిరిగి మంజూరు చేయాలని ఇనుగుర్తి మండలం అయ్యగారిపల్లిలో బుధవారం రాత్రి ఓ వ్యక్తి ఓవర్‌హెడ్ ట్యాంక్ ఎక్కాడు. గ్రామానికి చెందిన గాజుల వెంకన్నకు గతంలో పింఛన్ వచ్చేది. ఏడాది కాలంగా పింఛన్ బంద్ కావడంతో అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదు. దీంతో అసహనానికి గురై బుధవారం ట్యాంక్ ఎక్కాడు. సర్పంచ్ మామిడి శోభన్‌తోపాటు, గ్రామస్తులు నచ్చజెప్పడంతో కిందకు దిగాడు.

మెప్మా అవకతవకలపై విచారణ

మహబూబాబాద్ అర్బన్: పొదుపు సంఘంలో తీసుకున్న అప్పు చెల్లిస్తే అవి బ్యాంకులో జమ చేయకపోవడం, ఇది తెలిసినా మెప్మా అధికారులు స్పందించకపోవడంతో లక్షల రూపాయలు పక్కదారి పట్టడంపై కలెక్టర్ శశాంక సీరియస్ అయ్యారు. ఈ విషయంపై పత్రికల్లో వచ్చిన వార్తల ఆధారంగా మెప్మా, సెర్ప్ అధికారుల నుంచి వివరణ తీసుకున్నారు. కాగా.. మరోసారి విచారణ చేసి నివేదిక ఇవ్వాలని జిల్లా కోఆపరేటివ్ శాఖ అధికారి ఖుర్షీద్‌కు ఆదేశించారు. దీంతో బుధవారం జిల్లా సహకార శాఖ అధికారి ఖుర్షీద్, ఇతర అధికారులతో కలిసి ఈదులపూసపల్లిలో మొత్తం 68 సంఘాల్లోని మహిళల చెల్లించిన డబ్బులు, అవకతవలపై బుధవారం విచారణ చేపట్టారు. రూ.54 లక్షలు తేలినట్లు సమాచారం. మిగతా మహిళా సంఘాల గ్రూపలను విచారిస్తే రూ.కోట్లలో ఉంటుందని సమాచారం. అయితే గతంలో కలెక్టర్‌కు అందచేసిన నివేదికలో రూ.60లక్షల లోపే అవకతవకలు జరిగినట్లు పేర్కొన్నారు. కానీ, ప్రస్తుత విచారణలో ఆమొత్తం రెట్టింపయ్యే అవకాశం ఉందని సమాచారం.